# నిర్గమ కాండము 15వ అధ్యాయము

## మోషేయు ఇశ్రాయేలీయులు పాడిన కీర్తన

1 అప్పుడు మోషేయు ఇశ్రాయేలీయులును యెహోవాను గూర్చి యీ కీర్తన పాడిరి –యెహోవాను గూర్చి గానము చేసెదను
ఆయన మిగుల అతిశయించి జయించెను. గుఱ్ఱమును దాని రౌతునుఆయన సముద్రములో పడద్రోసెను. 2.యెహోవాయే నా బలము
నా గానము ఆయన నాకు రక్షణయు ఆయెను.ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదనుఆయన నా పితరుల దేవుడుఆయన మహిమ
నుతించెదను. 3.యెహోవా యుద్ధశూరుడుయెహోవా అని ఆయనకు పేరు 4ఆయన ఫరో రథములను అతని సేనను సముద్రములో
పడద్రోసెను. అతని అధిపతులలో శ్రేష్ఠులు ఎఱ్ఱసముద్రములో మునిగిపోయిరి 5అగాధజలములు వారిని కప్పెను. వారు రాతివలె
అడుగంటిపోయిరి. 6యెహోవా, నీ దక్షిణహస్తము బలమొంది అతిశయించును యెహోవా, నీ దక్షిణ హస్తము శత్రువుని చితకగొట్టును.
7నీ మీదికి లేచువారిని నీ మహిమాతిశయమువలన అణచివేయుదువు. నీ కోపాగ్నిని రగులజేయుదువు.అదివారిని చెత్తవలె దహించును.
8 నీ నాసికారంధ్రముల ఊపిరివలన నీళ్లు రాశిగా కూర్చబడెను ప్రవాహములు కుప్పగా నిలిచెను. అగాధజలములు సముద్రమధ్య
గడ్డకట్టెను 9 –తరిమెదను కలసికొనియెదను దోపుడు సొమ్ము పంచుకొనియెదను వాటివలన నా ఆశ తీర్చుకొని యెదను. నా కత్తి
దూసెదనునా చెయ్యి వారిని నాశనము చేయునని శత్రువనుకొనెను 10 నీవు నీ గాలిని విసరజేసితివి. సముద్రము వారిని కప్పెను.
వారు మహా అగాధమైన నీళ్లలో సీసమువలె మునిగిరి11యెహోవా, వేల్పులలో నీవంటివాడెవడు?పరిశుద్ధతనుబట్టి నీవు మహనీయుడవు:
స్తుతికీర్తనలను బట్టి పూజ్యుడవుఅద్భుతములు చేయువాడు. నీవంటివాడెవడు 12 నీదక్షిణహస్తమునచాపితివిభూమివారినిమ్రింగివేసెను
13 నీవు విమోచించిన యీ ప్రజలను నీ కృపచేత తోడుకొనిపోతివి. నీ బలముచేత వారిని పరిశుద్ధాలయమునకు నడిపించితివి.
14 జనములు విని దిగులుపడును. ఫిలిష్తియ నివాసులకు వేదన కలుగును. 15 ఎదోము నాయకులు కలవరపడుదురు. మోయాబు
బలిష్ఠులకు వణకు పుట్టును కనాను నివాసులందరు దిగులొంది కరిగిపోవుదురు.భయము, అధికభయమువారికికలుగును 16 యెహోవా,
నీ ప్రజలు అద్దరికి చేరువరకు నీవు సంపాదించిన యీ ప్రజలు అద్దరికి చేరువరకు నీ బాహుబలముచేత పగవారు రాతివలె కదలకుందు
రు. 17 నీవు నీ ప్రజను తోడుకొని వచ్చెదవు యెహోవా, నీ స్వాస్థ్యమైన కొండమీద నా ప్రభువా, నీవు నివసించుటకు నిర్మించుకొనిన
చోటను 18 నీ చేతులు స్థాపించిన పరిశుద్ధాలయమునందు వారిని నిలువపెట్టెదవు.యెహోవా నిరంతరమును ఏలువాడు. 19 ఫరో
గుఱ్ఱములు అతని రథములు అతని రౌతులును సముద్రములో దిగగా యెహోవా వారికి మీదికి సముద్రజలమును మళ్లించెను. అయితే
ఇశ్రాయేలీయులు సముద్రము మధ్యను ఆరిన నేలమీద నడిచిరి. 20 మరియు అహరోను సహోదరియు ప్రవక్త్రియునగు మిర్యాము
తంబూరను చేతపట్టుకొనెను. స్త్రీలందరు తంబురలతోను నాట్యముతోను ఆమె వెంబడి వెళ్లగా 21 మిర్యాము వారితో కలిసి యిట్లు పల్లవి
యెత్తి పాడెను – యెహోవాను గానము చేయుడిఆయన మిగుల అతిశయించి జయించెనుగుఱ్ఱమును దాని రౌతునుసముద్రలో ఆయన
పడద్రోసెను.

**Exodus 15;** ***The song of Moses for the deliverance of Israel.*** 15:1 Then sang Moses and the children
of Israel this song unto the LORD, and spake, saying, I will sing unto the LORD, for he hath triumphed gloriously: the horse and
his rider hath he thrown into the sea. 15:2 The LORD *is* my strength and song, and he is become my salvation: he *is* my God, and
I will prepare him an habitation; my father's God, and I will exalt him. 15:3 The LORD *is* a man of war: the LORD *is* his name.
15:4 Pharaoh's chariots and his host hath he cast into the sea: his chosen captains also are drowned in the Red sea. 15:5 The
depths have covered them: they sank into the bottom as a stone. 15:6 Thy right hand, O LORD, is become glorious in power: thy
right hand, O LORD, hath dashed in pieces the enemy. 15:7 And in the greatness of thine excellency thou hast overthrown them
that rose up against thee: thou sentest forth thy wrath, *which* consumed them as stubble. 15:8 And with the blast of thy nostrils
the waters were gathered together, the floods stood upright as an heap, *and* the depths were congealed in the heart of the sea. 15:9
The enemy said, I will pursue, I will overtake, I will divide the spoil; my lust shall be satisfied upon them; I will draw my sword,
my hand shall destroy them. 15:10 Thou didst blow with thy wind, the sea covered them: they sank as lead in the mighty waters.
15:11 Who *is* like unto thee, O LORD, among the gods? who *is* like thee, glorious in holiness, fearful *in* praises, doing wonders?
15:12 Thou stretchedst out thy right hand, the earth swallowed them. 15:13 Thou in thy mercy hast led forth the people *which*
thou hast redeemed: thou hast guided *them* in thy strength unto thy holy habitation. 15:14 The people shall hear, *and* be afraid:
sorrow shall take hold on the inhabitants of Palestina. 15:15 Then the dukes of Edom shall be amazed; the mighty men of Moab,
trembling shall take hold upon them; all the inhabitants of Canaan shall melt away. 15:16 Fear and dread shall fall upon them; by
the greatness of thine arm they shall be *as* still as a stone; till thy people pass over, O LORD, till the people pass over, *which* thou
hast purchased. 15:17 Thou shalt bring them in, and plant them in the mountain of thine inheritance, *in* the place, O LORD,
*which* thou hast made for thee to dwell in, in the Sanctuary, O Lord, *which* thy hands have established. 15:18 The LORD shall
reign for ever and ever. 15:19 For the horse of Pharaoh went in with his chariots and with his horsemen into the sea, and the
LORD brought again the waters of the sea upon them; but the children of Israel went on dry *land* in the midst of the sea. 15:20

And Miriam the prophetess, the sister of Aaron, took a timbrel in her hand; and all the women went out after her with timbrels and with dances. 15:21 And Miriam answered them, Sing ye to the LORD, for he hath triumphed gloriously; the horse and his rider hath he thrown into the sea.

## ఇశ్రాయేలీయులు ఏలీమునకు

22 మోషే ఎఱ్ఱసముద్రమునుండి జనులను సాగచేయగా వారు షూరు అరణ్యములోనికి వెళ్లి దానిలో మూడు దినములు నడిచిరి;
అచ్చటవారికి నీళ్లు దొరకలేదు. అంతలో వారు మారాకు చేరిరి. 23 మారాకు నీళ్లు చేదైనవి గనుక వారు ఆ నీళ్లు త్రాగలేకపోయిరి.
అందువలన దానికి మారా అను పేరు కలిగెను. 24 ప్రజలు– మేమేమి త్రాగుదుమని మోషే మీద సణగుకొనగా 25అతడు యెహోవాకు
మొఱపెట్టెను. అంతట యెహోవా అతనికి ఒక చెట్టును చూపెను. అది ఆ నీళ్లలో వేసిన తరువాత నీళ్లుమధురము లాయెను. అక్కడ
ఆయన వారికి కట్టడను విధిని నిర్ణయించి, అక్కడ వారిని పరీక్షించి,– 26 మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి
న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధేయులై ఆయన కట్టడలన్నిటిని అనుసరించి నడచినయెడల, నేను ఐగుప్తీయులకు కలుగజేసిన
రోగములలో ఏదియు మీకు రానియ్యను; నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే అనెను. 27 తరువాత వారు ఏలీమునకు వచ్చిరి; అక్కడ
పన్నెండు నీటి బుగ్గలును డెబ్బది యీతచెట్లును ఉండెను. వారు అక్కడనే ఆ నీళ్లయొద్ద దిగిరి.

***The bitter waters at Marah, The Israelites come to Elim.*** 15:22 So Moses brought Israel from the Red sea, and they went out into the wilderness of Shur; and they went three days in the wilderness, and found no water. 15:23 And when they came to Marah, they could not drink of the waters of Marah, for they *were* bitter: therefore the name of it was called Marah. 15:24 And the people murmured against Moses, saying, What shall we drink? 15:25 And he cried unto the LORD; and the LORD shewed him a tree, *which* when he had cast into the waters, the waters were made sweet: there he made for them a statute and an ordinance, and there he proved them, 15:26 And said, If thou wilt diligently hearken to the voice of the LORD thy God, and wilt do that which is right in his sight, and wilt give ear to his commandments, and keep all his statutes, I will put none of these diseases upon thee, which I have brought upon the Egyptians: for I *am* the LORD that healeth thee. 15:27 And they came to Elim, where *were* twelve wells of water, and threescore and ten palm trees: and they encamped there by the waters.